## డ్రైవర్ నిర్లక్షంతో గూడ్స్ వ్యాన్ బోల్తా



తార్నాక నుంచి హబ్సిగూడ వైపు వెళుతున్న మినీ గూడ్స్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ఫ్లైఓవర్‌కు ఢీకొట్టాడు. దీంతో వ్యాన్ బోల్తాపడి పడిపోవడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఒయు, నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించి డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు.
(తార్నాక - ప్రభాతవార్త)



హైదరాబాద్ వార్త

# పెరిగిన ధరలతో.. గణేశా.. నిన్నెలా కొనేది?

- వార్నిస్ పేయింట్లకు జిఎస్‌టితో 30 శాతం పెరిగిన ధరలు
- మహారాష్ట్ర నుండి ట్రాన్స్‌పోర్టేషన్‌కు మరో 20 శాతం అదనం
- పెట్రోల్ డీజిల్ రేట్ల పెంపు ప్రభావం రవాణా పైనే



హైదరాబాద్ ఆగస్టు 21 ప్రభాతవార్త : హైదరాబాద్ ధూల్ పేట ఈ పేరు వినగానో ఒకప్పుడు గుప్పుమనే గంజాయి లేదా సారాయి పేరు వినిపించేది. రాష్ట్ర ప్రభుత్వం నాటు సారాయి తయారీపై ఉక్కుపాదం మోడపంతో ఇప్పుడు ధూల్‌పేట వాసు లంతా గణేశ్ విగ్రహాల తయారీపై పడ్డారు. ఏడాది పొడవునా వినాయక ప్రతిమలను తయారి చేసి చవితి రోజులు దగ్గర పడ గానే ఆ బొమ్మలకు రంగులద్ది తుది మెరుగులు దిద్దు తుంటారు. అయితే ఈ సారి 30 శాతం వరకు గణేశ్ విగ్రహాల ధరల పెంపు దిశగా వ్యాపారాలు జరుగుతున్నాయి. వార్నిస్ రంగులపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని విధించడంతో ఆ ప్రభావం ఇప్పుడు గణనాథుల పేయింట్లపై పడింది. అందమైన సర్వాంగ సుం దరమైన గణపతులను మార్కెట్‌లోకి తీసుకురావాలంటే వార్నిస్ పేయింట్లు, ఇతర రంగు రంగులతో రంగులు అద్దక తప్పని పరి స్థితి. రంగులు అద్దలా వద్దా.. రంగులు అద్దితే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ అంటూ మళ్లీ ప్రభుత్వం ట్యాంక్ బండ్ లాంటి వాటిలో నిమజ్జనం చేయనీయక పోతే అన్న సందేహంతో చివరి వరకు రంగులు వేయకుండా ఉండే వ్యాపారులు చివరికి రంగులకు సర్కార్ ఒకే చెప్పడంతో రంగులద్దడం ప్రారంభించారు. స్థానికంగా తయారీ అవుతున్న వినాయక విగ్రహాలపై ఈ సారి పొరుగు రాష్ట్రాల ప్రభావం కూడా తీవ్రంగాపడుతోంది. మహారాష్ట్ర, ముంబై, సోలాపూర్, అహ్మదాబాద్, గుజరాత్, షీర్డీ తదితర ప్రాం తాల లో భారీగా ఉత్పత్తులు చేస్తుంటారు. మన దగ్గర ధూల్‌పేట, సిద్దిపేట, కరీంనగర్, దుబ్బాక, కామారెడ్డి, సిద్దిపేట వంటి తెలంగాణ ప్రాంతంలో తయారయ్యే బొమ్మలను ఇతర ప్రాంతాలలో తయారు చేసే బొమ్మలను వినియోగదారులు సులభంగా గుర్తిస్తున్నారు. ఉదా.. తెలంగాణ రాష్ట్రంలో తయారు అవుతున్న గణేశ్ ప్రతిమలకు తొండం మొత్తం ఎడమచేతి వైపు మళ్లెలా తయారు చేస్తుండగా సోలాపూర్ ప్రాంతాలలో తయారయ్యే బొమ్మలకు కుడి చేతి వైపు తొండం ఉంటుంది. ఈ తొండంతో పాటు ఫనిషింగ్ కూడా ఏ బొమ్మ ఎక్కడ తయారైంది తెలిసేలా చేస్తుంది. మన దగ్గర తయారవుతున్న గణేశ్ ప్రతిమలకు ఫినిషింగ్ కాస్త తక్కువగానే ఉంటుందని, అదే సోలాపూర్ లాంటి చోట్ల ఉత్పత్తి చేసే బొమ్మలకు ఫినిషింగ్ చాలా ఎక్కువగా ఉంటుందని పలువురు వినియోగదారులు చెబుతున్నారు. అందుకే ధర కాస్త ఎక్కువగా అయినా సోలాపూర్ ముంబై ప్రాంతాలకు చెందిన గణేశ్ బొమ్మలను కొనుగోలు చేస్తుంటామని వివరిస్తున్నారు.

**కష్టం ఎక్కువ ఫలితం తక్కువ..** వినాయక విగ్రహాల వ్యాపారంలో కష్టం కూడా ఎక్కువగానే ఉంటుందని, లాభాపేక్షతో పెట్టినా ఫలితం తక్కువగానే ఉంటుందని వర్తకులు చెబుతున్నారు. పండుగ కోసం తెచ్చిన రాఖీలు మిగిలి పోతే కనీసం ఎక్కడో చోట దాచిపెట్టి వచ్చే ఏడాదికి విక్రయించుకునే వీలు ఉంటుందని, అదే వినాయక విగ్రహాలను మరో ఏడాది వరకు వర్షాలకు ఎండలకు తట్టుకుని నిలువ ఉంచడం చాలా వ్యయ ప్రయాసాలతో కూడుకున్నదని అందుకే ఎంతకో ఒకంతకు విక్రయించేస్తామని అంటున్నారు. రాఖీల మాదిరి ఈ వ్యాపారం కాదని, డిమాండ్ ఉన్నా గానీ తక్కువ రేటుకే అమ్మకాలు చేయకతప్పదని సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయ సమీపంలోని ఓం శ్రీ గాయిత్రీ స్టోర్ యజమాని దాత్రిక ఉమా శంకర్ చెబుతున్నారు. సోలాపూర్ వాళ్లు మూడు నాలుగు నెలల ముందే మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చి స్థలాలు లీజుకు తీసుకుని ఇక్కడే ఉత్పత్తులు కూడా చేస్తున్నారని మరి ధూల్‌పేటలోని మన వారు కూడా వారితో పోటీ పడాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. కుడి ఎడమల వైపునకు ఉండే తొండాల ద్వారా ఆ విగ్రహాలు ఏ ప్రాంతంలో ఉత్పత్తి చేశారో వినియోగదారులు సులభంగానే తెలుసుకుంటున్నారంటున్నారు. ఇటు ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఎల్‌బి నగర్ వరకు అటు శంషాబాద్ ఏయిర్ పోర్టు లైన్ అటు మేడ్చల్ దిశలోనూ పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలు ఉత్పత్తి అవుతున్నా ధరలు మాత్రం తక్కువ రేటుకు ఇవ్వడం లేదని వినియోగదారులు చెబుతున్నారు. వినాయక విగ్రహాల ధరలు పెంపుపై ఒక్కో వ్యాపారి ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఉజ్జయినీ మహంకాళీ సీజినల్ హౌస్ వ్యాపారి బెత్తల శ్రీనివాస్ స్పందిస్తూ పేయింట్‌పై కేంద్రం 30 శాతం జిఎస్‌టి పెంచడం ఒకటైతే.. ట్రాన్స్‌పోర్టుకు లేబర్ ఛార్జీలు అదనం అని ఫలితంగానే ట్రాన్స్‌పోర్టేషన్‌పై 20 శాతం ధరలు పెంచడం వెరసి 25 నుండి 30 శాతం వరకు ధరలు పెరిగాయని చెబుతున్నారు. పెట్రోల్ డీజిల్ గత ఏడాది లీటర్‌కు 80 నుండి 90 రూపాయలు ఉంటే అది ఈ ఏడాది రూ. 110పైనే అయిందని, ట్రాన్స్‌పోర్టేషన్‌లో దీని ప్రభావం ఉండదా మరి అని ధరలు పెంపుపై సదరు అధికారులు చెబుతున్నారు. ధరలు పెంచితే విక్రయాలు ఎలా ఉంటాయో కూడా చెప్పలేమని చిరు వ్యాపారులు అంటున్నారు. మిగిలి పోతే నిలువ ఉంచుకునే కన్నా కూడా ఓ పది వేలకు కొన్న విగ్రహాన్ని కూడా చివరికి వెయ్యికో రెండు వేల ధరకో విక్రయించేస్తామని, ట్రాన్స్‌పోర్టేషన్‌లో విగ్రహాలు విరిగిపోతే ఆనష్టం కూడా మాలాంటి వ్యాపారులపైనే కదా పడేది అని అంటున్నారు. వ్యాపారులు చెప్పేది ఇలా ఉంటే.. ధరలు 30 శాతం పెరిగితే తమ లాంటి సాధారణ మధ్యతరగతి పౌరులు రంగుల గణనాధు లను కొనుగోలు చేయాలంటే ఆలోచనలో పడుతున్నామని చెబు తుంటే.. పండుగ ఒక రోజు ముందు రూ. వందకో.. రూ. 75 కో విక్రయించే పచ్చి మట్టి గణపతుల విక్రయాలు చేస్తామని చెబుతున్నారు.

**శెనగ పొట్టుకు కార్డు బోర్డులకూ గిరాకీనే**

ఇతర రాష్ట్రాల నుండి లారీలు, వ్యాన్‌లపై తీసుకువచ్చే గణపతి విగ్రహాలు విరిగి పోకుండా చాలా పక్కాగా ప్యాకేజింగ్ చేస్తుంటారు. విగ్రహాలు డ్యామేజ్ కాకుండా బొమ్మ బొమ్మకు మధ్యన వేరు శెనగ పొట్టు నింపి పై భాగంలో కార్డు బోర్డు పెట్టి మరో లైన్ అలా వాహనాల పొడవును బట్టి మూడు నాలుగు లైన్లు ప్యాకేజింగ్ చేస్తుంటారు. కింద గణేశ్ సందుల్లో పొట్టు కదల కుండా తీసువచ్చినా కొన్ని సందర్భాల్లో డ్యామేజ్ అయి నష్టపోక తప్పడం లేదని వర్తకులు చెబుతున్నారు. ఇందుకోసం ఆ ఫల్లీ పొట్టుకు కార్డు బోర్డులకు గిరాకీనే ఉంటోందంటున్నారు. పం డుగకు ఒక్క రోజు ముందే వచ్చికొనుగోళ్లు చేయడంతో వ్యాపారం సాగుతోందో నష్టం వస్తుందో తెలియక ధరలు పెంచి తగ్గించి విక్రయాలు చేస్తామని, చివరి సమయంలో వచ్చే వారికి ఉదా 10 వేల విగ్రహాన్ని కూడా కేవలం వెయ్యికే విక్రయాలు చేస్తున్న సందర్భాలు చాలానే ఉంటున్నాయని వర్తకులు చెబుతుంటే .. అబ్బో.. లాభాలు చూసుకోకువడా వర్తకులు వ్యాపారలు చేస్తారా? అని ఇటు వినియోగదారులు నిట్టురుస్తున్నారు.

## కెనడా అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి ఒక్కటయ్యారు

**విదేశీ అమ్మాయిని వివాహం చేసుకున్న ఉప్పల్ వాసి**



తార్నాక, ఆగస్టు 21 ప్రభాతవార్త: తెలంగాణ అబ్బాయి కెనడా అమ్మాయి ప్రేమ వివాహానికి ఆదివారం మల్లాపూర్ నోమ కళ్యాణ మండపం వేదిక అయ్యింది. తెలుగు సాంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా మూడు ముళ్ల బంధంతో ఇద్దరు ఒక్కట య్యారు. ఉప్పల్‌కు చెంది రోహిత్‌కుమార్ ఎంఎస్ చేసేందుకు కెనడా వెళ్లాడు. చదువు తరువాత అక్కడే అమ్మాయి తండ్రితో కలిసి ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో వారి కుటుంబానికి దగ్గరైన రోహిత్‌కుమార్ అమ్మాయి కియర్రతో పరిచయం ఏర్పడి ఐదేళ్లుగా వారిద్దరు ప్రేమిం చుకున్నారు. వారి మనసులో మాటను పెద్దలకు చెప్పారు. ఇరు కుటుంబీకులు ఒప్పుకోవడంతో మల్లాపూర్ లోని నోమ ఫంక్షన్ హాల్లో తెలుగు సాంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా కుటుంబీకులు స్నేహితుల మధ్య వివాహం ఘనంగా జరిగింది. హిందు తెలుగు సాంప్రదాయాలు తనకు ఎంతో ఇష్టమని అందుకే ఇక్కడికి వచ్చి పెళ్లి చేసుకున్నామని పెళ్లికూతురు కియర్రా సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ హాజరై జంటను ఆశీర్వదించారు.

## కొబ్బరి నూనె తయారీ గోడౌన్లో అగ్నిప్రమాదం

**బొలేరో, డీసీఎం వాహనాలు దగ్ధం, సుమారు రూ.60లక్షల ఆస్తి నష్టం**



నిజాంపేట్, ఆగష్టు 21 ప్రభాతవార్త : కొబ్బరి నూనె తయారీ గోడౌన్‌లో అగ్నిప్రమాదం సంభవించిన ఘటన ఆదివారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇందిరమ్మ కాలనీ సమీపంలో కొబ్బరి నూనె తయారు చేసే కంపెనీ గోడౌన్లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నిల్వ ఉంచిన కొబ్బరి చిప్పలు, బొలేరో, డీసీఎం వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు ప్రమాద సంఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని నాలుగు ఫైర్ ఇంజన్‌లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ చుట్టుపక్కల వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 60లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగింది. సమాచారం తెలుసుకున్న బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నెక్లెస్‌రోడ్‌లో ఆకట్టుకున్న హార్టికల్చర్ షో

**సందర్శనకు వస్తున్న వేలమంది ప్రకృతి ప్రియులు.. నేటితో ముగియనున్న మేళా**



హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: నెక్లెస్ రోడ్‌పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన ఆలిం డియా హార్టికల్చర్, అగ్రి కల్చర్‌షో ప్రకృతి ప్రియులను ఆకట్టుకుం టుంది. ఈమేగా నర్సరీ మేళాలో లేటెస్ట్ ట్రెండిం గ్‌లో ఉన్న వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్, టెర్రస్ గార్డెనింగ్, కిచెన్ గార్డెన్ వంటి లేటెస్ట్ టెక్నాలజీ ఈషోలో ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు. రకరకాల పూల మొక్కలు, వివిధ రకాల పండ్ల మొక్కలు గార్డెనింగ్ ఔత్సాహికులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

**నేటితో ముగియనున్న ప్రదర్శన..** కాంక్రీట్ జంగిల్, బిజీలైఫ్‌లో ఉండే నగర వాసులకు గార్డెనింగ్ హాబీగా చేసుకుంటే మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని హార్టికల్చర్ షో ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహిస్తున్న నర్సరీమేళాకు వేలాదిమంది సందర్శిస్తున్నారని తెలిపారు. ఈషోలో జాతీయ అంతర్జాతీయ రకాల నర్సరీమొక్కలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. విరబూసే క్రీసెంట్‌మన్, స్విట్జర్‌లాండ్, నెదర్లాండ్ దేశాల నుంచి దిగుమతి చేసుకున్న బర్బెరీ, తులిప్, ఎగ్జెట్‌పూల్, పండ్ల మొక్కలు, అగ్రికల్చర్, హార్టికల్చర్‌కు అవసరమైన ఈక్విప్‌మెంట్ అందు బాటులో ఉన్నాయని తెలిపారు. మట్టి లేకుండా కేవలం నీటిలో పెరిగే వెజిటబుల్స్, ఫ్రూట్స్, ఫ్లవర్ ప్లాంట్స్, బల్బ్స్ ప్రదర్శించారు. ఈప్రదర్శన సోమవారం రాత్రి 9గంటలతో ముగియనున్నదని తెలిపారు.

# భాగ్యనగరంలో 'అమిత్‌షా' బిజీబిజీ

- బేగంపేట్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన బిజెపి నేతలు
- అనంతరం ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు
- దళిత బిజెపి కార్యకర్త సత్యనారాయణ ఇంట్లో తేనీటి విందు
- మునుగోడు పర్యటన అనంతరం
- నోవాటెల్‌లో బిజెపి నేతలు, ప్రముఖులతో సమావేశం



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కిషన్‌రెడ్డి



మోండా డివిజన్‌లోని శ్యామూర్తి నగర్‌లో నివాసం ఉంటున్న బిజెపి దళిత కార్యకర్త సత్యనారాయణ నివాసానికి అమిత్‌షా వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభావతార్త: కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం భాగ్య నగరంలో బిజీబిజీగా పర్యటించారు. మును గోడు పర్యటనలో భాగంగా అమిత్‌షా ఢిల్లీనుంచి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకోగా ఆయనకుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్, పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ తదితరులు ఘనస్వాగతం పలికారు. అనం తరం అక్కడి నుంచి నేరుగా.. సికింద్రాబాద్, ఉజ్జయిని మహంకాళీ ఆలయానికి చేరుకుని అక్కడ పూజలు నిర్వహించారు. ఆతర్వాత సాంబమూర్తి నగర్‌లోని భిజెపి కార్యకర్త సత్యనారాయణ ఇంటికి అమిత్‌షా వెళ్లారు. ఈసందర్భంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులు హారతిఇచ్చి స్వా గతం పలికగా వారి కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అమిత్ షాకు పరిచయం చేశారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి తేనీరు సేవించారు. 15 నిమిషాలపాటు అక్కడే గడిపిన అమిత్‌షా సత్యనారా యణ కుటుంబసభ్యులను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అమిత్‌షా రాకతో ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం సత్యనారాయణ ఇంటి నుంచి నేరుగా రమదా మహోహర్ హోటల్‌కు చేరుకుని అక్కడ రైతు సంఘాల నేతలతో సమావేశమ య్యాయి. అనంతరం బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మును గోడు బహిరంగసభకు వెళ్లారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు చేరుకున్న అమిత్‌షా శంషా బాద్‌లోని నోవాటెల్‌లో పలువురు ప్రముఖులు, పార్టీ ముఖ్యనేతలతో సమావేశమై అనంతరం తిరుగుప్రయాణమయ్యారు.

## మర్రి శశీధర్‌రెడ్డితో భేటి అయిన ఎఐసిసి కార్యదర్శి నదీమ్ జావేద్



తార్నాక, ఆగస్టు 21 ప్రభాతవార్త: తార్నాకలోని మాజీ ఎమ్మెల్యే మర్రిశశీధర్‌రెడ్డి నివాసానికి ఆదివారం ఎఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్ భేటి అయ్యారు. ఇటీవల మాణిక్యం ఠాగూర్, రేవంత్‌రెడ్డిలపై విమర్శలు చేసిన మర్రి శశిధ ర్‌రెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో మర్రిశశీధర్‌రెడ్డితో మాట్లాడేందుకు ఆయన వచ్చి నట్లు తెలిసింది. మర్రిని బుజ్జగించే బాధ్యతను నదీమ్ జావేద్‌కు అదిష్టానం అప్పగించింది. ఈ సందర్భంగా నదీమ్ జావేద్ మాట్లాడుతూ పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చి శశీధర్ రెడ్డితో మాట్లాడానని చెప్పారు. పార్టీ బలోపేతా నికి తమ వంతు సహకారం కావాలని రెడ్డిని కోరినట్లు చెప్పారు. అనంతరం శశీధర్‌రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలను నదీమ్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## స్థానికత అంశంపైనే తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమం కొనసాగింది

**తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాశ్**



తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమ చరిత్ర పుస్తకాలను ఆవిష్కరిస్తున్న తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: స్థానికత అంశంపైనే తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమం కొనసాగిందని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్ అన్నారు. అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు సుంకిరెడ్డి నారాయణరెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, డాక్టర్ మేక ఉమారెడ్డిర రచించిన తెలంగాణ సంస్కృతి, ఉద్యమ చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ సభ జీవికె పబ్లికేషన్స్ అధినేత, ప్రముఖ పోటీపరీక్షల నిపుణులు బి.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వి.ప్రకాశ్ మాట్లాడుతూ త్వరలో తాను తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమంలో పాల్గొని రచనలు చేసిన వారిని, గీతాలు ఆలపించిన వారితో ప్రత్యేక 'యాప్'ను రూపొందించబోతున్నట్లు వివరించారు. ఈ యాప్‌లో ఉద్యమంలో పాల్గొన్న వారే స్వయంగా వారి మాటల్లో ప్రసంగాలుంటాయని, ఇటువంటి ప్రసంగాలు చేయ డం వల్ల ఉద్యమం గురించి ఆసలైన విషయాలు తెలంగాణ సమాజానికి తెలుస్తుందని అన్నారు. పోటీ పరీక్షల అభ్యర్థులు ప్రామాణిక పుస్తకాలు చదవాలని, అలా చేయడం వల్ల పరీ క్షల్లో సక్సెస్ కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని చె ప్పారు. కార్యక్రమంలో కె.ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ, బి.రమాదేవి పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



అడ్డగుట్ట, ఆగస్టు 21 ప్రభాతవార్త: క్రిష్ణాష్టమి వేడుకలులో మంత్రి మల్లారెడ్డి పాలు పం చు కున్నారు. మారేడ్‌పల్లిలో కంటోన్మెంట్ నియోజ కవర్గం యాదవ సంఘం ఆద్వర్యంలో వేడు కలు ఘనంగా జరుగుతు న్నాయి. ఇందులో బాగంగా నీల మేఘ శ్యాముడిని మంత్రి దర్శించుకు న్నారు. అంతకు ముందు మంత్రికి యా దవ సంఘం ప్రతినిధులు ఘన స్వాగ తం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శోభన్ శ్రీ లత, ఎద్యుకేషన్ చైర్మన్ రావుల శ్రీధర్, ఉమెన్స్ చైర్మన్ సునిత లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ రాజశేఖర్ రెడ్డి, టిఎన్ శ్రీనివాస్, తలసాని సాయి కిరణ్, రామేశ్వర్ గౌడ్, కటేల శ్రీనివాస్ యాదవ్, స్కైలాబ్ యాదవ్ గాయకురాలు మదు ప్రియ, బిగ్‌బాస్ ఫేమ్ లోబో విశ్వ పాల్గొన్నారు.

## దగదగ మెరుపులతో చార్మినార్



చార్మినార్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఏక్ శామ్ చార్మినార్ కే నామ్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్శకులు, విద్యుత్ దీపాల కాంతులతో చార్మినార్ కట్టడం దగదగ మెరిసి పోతున్నది. జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## మాధవ్‌పై అసత్యప్రచారాలు మానుకోవాలి
### - భాగ్యలక్ష్మి డిమాండ్

**సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** హిందూపురం పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్‌పై ఫేక్ వీడియా ప్రచారం చేస్తున్నవారిని కఠినంగా శిక్షించాలని జాతీయ ఓబిసి కమిషన్ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. మాధవ్‌పై టిడిపి అఫిషియల్ మీడియా ద్వారా ప్రచారం చేయటం దారుణమని, ఇలాంటి అసత్య ప్రచారాలను ఏ పార్టీ చేయకూడదని, ప్రజలు నమ్మరాదని ఆమె సూచించారు. ఆదివారం బషీర్‌బాగ్‌లోని కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎపి సిఐడి చీఫ్ సునీల్ ఆ వీడియో ఫేక్ అని నిర్ధారించినప్పటికి మాధవ్ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బిసి వర్గాలు ఇప్పుడిప్పుడే పార్లమెంట్‌లో అడుగుపెడుతున్నారని, ఇలాంటి సమయంలో అసత్య ప్రచారాలు చేయడం అగ్రవర్ణ పార్టీలు మానుకోవాలని డిమాండ్ చేశారు. మూడు సార్లు సిఎం అయిన చంద్రబాబునాయుడు ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడడం సిగ్గుచేటని, బిసి ప్రజాప్రతినిధుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి మహిళా సమైక్య అధ్యక్షురాలు లష్కర్ లక్ష్మీబాయి, ప్రధాన కార్యదర్శి అల్వాల సువర్ణ, ఐబిసి అధ్యక్షురాలు రజినీరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, గ్రేటర్ అధ్యక్షురాలు పులుసు పద్మావతి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

## దేశ అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే అన్నివర్గాలను, మతాలవారిని గౌరవిస్తేనే సాధ్యం
### - తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మూఢనమ్మకాలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వాలు పనిచే యాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అభిప్రాయపడ్డారు. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే అన్నిమతాలు, వర్గాలను గౌరవించుకోవడం, ప్రోత్సహించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విజ్ఞాన దర్శిని, మూఢ నమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి కన్వీనర్ రమేశ్ అధ్యక్షతన డాక్టర్ నరేంద్ర దబోల్కర్ సంస్మరణ, జాతీయ శాస్త్రీయ స్పృహ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సమితి రూపొందించిన 'తెలంగాణ రాష్ట్ర అమానవీయ ముఢాచారాల, బాణామతి నిరోధక, నిర్మూలన చట్టం-2021 పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్‌భాగవత్‌తో కలిసి జస్టిస్ రాధారాణి పుస్తకాన్ని ఆవిష్కరిచి ప్రసంగించారు. సహనంతో కాకుండా అసహనంతో వ్యవహరించకూడదని, మూఢనమ్మకాలకు వ్యవతిరేకంగా పోరాడుతున్న వారిని హత్యలు చేయడం గర్హనీయమని, ప్రజల్లో ఇటువంటి మూఢనమ్మకాలపై విశ్వాసాన్ని పెంపొంచాలని అన్నారు. ఆ దిశలో ముందుకు సాగితేనే అన్ని దేశాలమాదిరిగా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతామన్నారు. యూరోప్, అమెరికా దేశాల్లో మాదిరిగా ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేలా విధంగా చైతన్యం రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మూఢనమ్మకాలను పాలకులు ప్రోత్సహిస్తున్నారని, ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఆసరా చేసుకుని వారిని శారీరక నష్టాలు కలిగిస్తున్నారని, ఇలాంటి మోసాలను ఎదుర్కోవడానికి మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం అవసరమని, కర్ణాటకలో తీసుకువచ్చిన ఈ చట్టాన్ని పరిశీలించి పరిశోధించి ఈ చట్టంకు సంబంధించి ముసాయిదాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భాగవత్ మాట్లాడుతూ దేశంలో సైన్సు ఆవిష్కరణలు ఉపయోగించుకుంటాం, కానీ సైన్సు దయనందన జీవన విధానంలో అనువదంచుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్సు సాంకేతిక విజ్ఞానాన్ని సమాజ నిర్మాణం కోసం పోరాడిన పుష్ప ఎం.భార్గవ్‌ను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్రర్ దబోల్కర్ కుమారులు డాక్టర్ హమీద్ దబోల్కర్, మానవ వికాస వేదిక నాయకులు బి.సాంబశివరావు, జనవిజ్ఞానవేదిక నాయకులు టివి.రావు, కులనిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండి.వహీద్, కృష్ణచంద్, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, పివోడబ్ల్యు నాయకురాలు ఝాన్సీ, స్వరూపారాణి, తులసీరామ్, విజయ కందుకూరి, విష్ణు మహేష్, గంజి ఈశ్వర్‌లింగం, దళితబహుజన ఫ్రంట్ నేత పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బాణామతి నిరోధక, నిర్మూలన చట్టం-2021 పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ రాధారాణి, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భాగవత్

## నార్సింగి మున్సిపాలిటీలో బిజెపిని తిరుగులేని శక్తిగా నిలుపాలి : బొక్క

**నార్సింగి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ నాయకులంతా సమిష్టిగా కష్టపడి, నార్సింగి మున్సిపాలిటీలో తిరుగులేని శక్తిగా నిలుపాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సిహ్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నార్సింగిలో అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి ఆధ్వర్యంల ఏర్పాటు చేసిన పార్టీ కొత్త కార్యాలయంను సీనియర్ నేత అంజన్ కుమార్‌తో కలిసి నర్సిహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి గడప గడపకు వెళ్లి ప్రధాని నరేంద్రమోడీ అమలు చేసిన సంక్షేమ పతకాలను వివరించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని సూచించారు. పాత,కొత్త నాయకులందరూ ఒకే తాటిపైకి వచ్చి పార్టీని భూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేలా ఉద్యమించాలని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రేమ్‌రాజ్, పీసరి శ్రీనివాస్, దుద్దాల లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, కొమురయ్య, సుదర్శన్‌రెడ్డి, నరఏందర్‌రెడ్డి, గోవిందిగారి శివరాజ్, సిద్దప్ప, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ బిజెపి కార్యాలయంను ప్రారంభోత్సవంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సిహ్మారెడ్డి

## కన్నుల పండువగా మల్లన్న కళ్యాణోత్సవం

**నార్సింగి, ఆగటస్టు 21, ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని మహిమాన్విత శ్రీశ్రీశ్రీ మల్లన్న ఆలయంలో ఆదివారం నిర్వహించిన కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. యాదవ్‌ల సాంప్రదాయం ప్రకారం, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య సాగిన మల్లన్న కళ్యాణం కమనీయంగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొని స్వామివారి కరుణా, కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ కళ్యాణోత్సవంలో సహకార సంఘం చైర్మన్ రాందాస్ ముదిరాజ్, పుర ప్రముఖులు క్యాతం పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, మద్దెల ప్రేమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు మల్లన్న ఆలయానికి వచ్చి తమ ముడుపులు చెల్లించు కున్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న మహిమాన్విత మల్లన్న స్వామికి ఏటేటా భక్తజనం పెరుగుతూనే ఉన్నారని పుర ప్రముఖులు పాపయ్య యాదవ్ తెలిపారు.


మల్లన్న ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న పుర ప్రముఖుల దృశ్యం

## కళా ప్రక్రియల్లో బహుజనులు పాలు పంచుకోవాలి
### - ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కళా ప్రక్రియల్లో బహుజనులు పాటు పంచుకోవాలని, పిల్లలను వారికి ఆసక్తి ఉన్న కళా ప్ర క్రియల్లో ప్రోత్సహించాలని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నివేదిత ఆర్ట్స్ అసోసియేషన్ ద్విదశాబ్దిన్నర వార్షిక వేడుకల సందర్భంగా 10 గంటల పాటు సినీసంగీత విభావరి కార్యక్రమం సుప్రసిద్ద గాయనీ, నిర్వాహకులు ఆమని ఆధ్వర్యంలో జరిగింది. గాయనీ ఆమని, సుభాష్, అనీల్, శోభాదేవి, సుబ్బిరెడ్డి తదితరులు అలనాటి సినీ గాయకుల పాటలను మధురంగా గానం చేశారు. ముఖ్య అతిథిగా బండ శ్రీనివాస్ హాజరై కవి మద్దెల శివకుమార్‌కు 'దాశరథి సాహిత్య పురస్కారం', ఆనందరాజుకు రైతు సేవా పురస్కారం అందించి గౌరవించారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారానే కళలు నేడు అందరికి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో కుసుమ భోగరాజు, సంఖ్యా శాస్త్రనిపుణులు దైవజ్ఞశర్మ పాల్గొనగా నిర్వాహకులు సుభాష్ స్వాగతం పలుకగా గాయనీ ఆమని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


పురస్కారాలను ప్రదానం చేస్తున్న బండ శ్రీనివాస్

## ఆకట్టుకుంటున్న గాంధీ పుస్తకాల ప్రదర్శన

**సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకుని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంటున్నది. గాంధీ సిద్ధాంతాలకు సంబంధించిన ఎద్దుల గానుగ, గానుగ నుంచి తీసిన నూనె ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంటున్నది. అదేవిధంగా సుస్థిర పరిశ్రమలలో భాగంగా మగ్గంపై పట్టుచీరలు నేయడం అవగాహన కార్యక్రమం, గాంధీపై రాసిన వివిధ రకాల పుస్తకాలు 3 వేలకుపైగా ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నాయి. ప్రకృతి వైద్యం, ఖాదీ బట్టలు ప్రదర్శన కూడా కొనసాగింది. 15 మంది మహిళలు చరఖాతో వడుకుతుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆలోచనలను తమ సంస్థలు దశాబ్దాలుగా ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. గాంధీ మార్గంలో నడిస్తేనే సుస్థిర అభివృద్ధి లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలందరికి సుస్థిర అభివృద్ధి, లక్ష్యాల కోసం ప్రచారం చేస్తున్నామని, ఆచరణలో పెడుతున్నామని చెప్పారు.


చరఖాతో వడుకుతున్న మహిళలు

## రజక జాతి సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం
### - సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్


సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, సైదులు రజక

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జాతీ సమస్యల పరిష్కారం కోసం చాకలి ఐలమ్మ విజ్ఞానకేంద్రం ని రంతరం పోరాటాలు సా గించాల్సిన అవసరం ఉం దని సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అన్నా రు. చాకలి ఐలమ్మ వి జ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేం ద్రంలో బహిరంగ సభ కేం ద్రం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.సైదులు రజక అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్, నేషనల్ కోఆర్డినేటర్ నరేశ్‌కుమార్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి.విక్రమ్, ఎ.సోమయ్య, హన్మకొండ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.లక్ష్మీనారాయణ, కోశాధికారి సదానందం, కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మూడరాజు యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వడకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. నాటి నుంచి నేటి వరకు రజక జాతి అన్నిరంగాల్లో వెనుకబడిపోయందని, ఈతరుణంలో ఆర్థికంగా 17శాతం, విద్యాపరంగా 17శాతం, రాజ్యాధికారం సున్నాశాతం, ఉపాధి 21శాతం ఇలా అన్ని రంగాల్లో ఈ వర్గాలు వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాలకే ఏమి ఇవ్వదలచుకున్నాం, ఎలంటి మార్గాలు వేయాలి, కలిసికట్టుగా ఐకమత్యంతో విజయందిశగా ముందుకు వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కేంద్రం ద్వారా నిరంతరం జాతి సమస్యలపై, జాతి అభివృద్ధికోసం, యువతరానికి మంచి మార్గాలు చూపించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని పేర్కొన్నారు.

## ప్రజలందరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటాలి
### - మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

**నార్సింగి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి, వాటిని మూడేళ్ల పాటు సంరక్షించాలని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ ప్రాంతంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి మేయర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ కార్పోరేషన్‌లో పెద్ద ఎత్తున మొక్కలు నాటామని, ప్రజలందరూ కూడా వారి ఇళ్ల వద్ద మొక్కలు నాటి హరిత తెలంగాణలో భాగస్వాములవ్వాలని సూచించారు. దశాబ్దాలుగా ఉన్న చెట్లను తొలగించి ఆకాశహార్మాలను తలపించేలా ఇళ్లు నిర్మించుకుంటున్న మనమే వాతావరణ సమతుల్యతను దెబ్బ తీస్తున్నామన్నారు. మనం చేసిన తప్పిదాన్ని మనమే సరిచేసుకునే అవకాశం తెలంగాణ సీఎం కేసీఆర్ హరితహారం పేరుతో కల్పించారని, దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రాంతాలలో, ఇళ్ల ముందు పళ్ల, పూల చెట్లను పెంచాలని తెలిపారు. ఎక్కడ చెట్లు(అడవులు) అధికంగా ఉంటాయో అక్కడే వర్షాలు అధికంగా కురుస్తాయని, భారీ చెట్లు మేఘాలను వర్షింపచేస్తాయన్నారు. భూగర్భ నీటి మట్టం పెరుగుతుందని, భూసారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ యాదయ్య, కార్పొరేటర్ రాము, టీఆర్ఎస్ సీనియర్ నేత రావులకోళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న మేయర్ మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డిలు

## అమిత్‌షా సభకు తరలివెళ్లిన నల్లకుంట బిజెపి శ్రేణులు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మునుగోడులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు నల్లకుంట బిజెపి కార్పొరేటర్ వై.అమృత ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. భారీ జనసమీకరణలో భాగంగా డివిజన్ నుంచి నేతలు మధుసూదన్‌యదవ్, మల్లికార్జున్, మహేష్, మహేందర్, విజయ, రాధిక, ఐజాక్, రాజ్, శ్రీజిత్, అశోక్, వెంకటేశ్, వరలక్ష్మి, సంధ్యా, ఇర్ఫానా, గాయత్రి, మురళీ, సంజయ్, మీరయ్య, యాదగిరి, నర్సింగ్, వాసుయాదవ్, శివరాజ్ ఉన్నారు.


సభకు తరలివెడుతున్న బిజెపి కార్యకర్తలు, కార్పొరేటర్ వై.అమృత

## కళాకారులకు నిత్యసాధన అవసరం

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కళాకారులకు నిత్యసాధన అవసరమని ప్రముఖ గీత రచయిత డాక్టర్ వద్దేపల్లి కృష్ణ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో వేదం ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణలీల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత వసుమతి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వద్దేపల్లి కృష్ణ హాజరై నృత్యకళాకారులను సత్కరించి అభినందించారు. వసుమతి ప్రతిభావంత కళాకారినిని, ఆమె రూపకల్పన చేసిన ప్రతి నాట్యరూపకం రమణీయమన్నారు. సంఖ్యాశాస్రవేత దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న శ్రీగణేష్

## ముత్యాలమ్మ ఆలయంలో పూజలు

**అడ్డగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పికెట్ ముత్యాలయమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీగణేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలుతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు గణేష్ తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిదులు ఘనంగా సన్మానించిన అనంతరం అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**పేట్‌బషీరాబాద్, ఆగష్టు 21, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. అమ్మవారి చల్లని చూపు తనతో పాటు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానన్నారు. ఆలయాల అభివృద్ధికి తన సహాయ సహకారాలందిస్తానన్నారు. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటలు వరకు ఛత్తాబజార్, దివాన్‌దేవిడి, మదీ నా, ఫత్తర్‌గట్టి ప్రాంతాలలో, 10 నుంచి 12 వరకు జహానుమా, సెయింట్ మార్ట్స్ బాయిస్ టౌన్ హైస్కూల్, ఎంటి కాలనీ, 12 నుంచి 2 వరకు అలియాబాద్, షంషేర్‌గంజ్, 3 నుంచి 5 వరకు ఖాజా నగర్, పహాడి, తాడ్‌బన్, ఈద్గా తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.

## ఆకట్టుకున్న చిత్రకళాప్రదర్శన


ప్రదర్శనను జ్యోతిని వెలిగించి ప్రారంభించిన దృశ్యం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ కన్నడ సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ చిత్రకారులు యోగేష్, సునీల్‌సాగర్, గగన్ స్మార్ట్‌లు వేసిన చిత్రకళాప్రదర్శన అందరిని ఆలోచింపచేసింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన చిత్రప్ర దర్శనకు మంచి స్పందన లభించింది. విడివిడిగా సోలో పెయింటింగ్ ప్రదర్శన అందరిని ఆకట్టు కుంది. హైదరాబాద్ ఆర్ట్ అసోసియేషన్ కోశా ధికారి రాజేందర్ నాగులు, కార్యదర్శి జె.వెంకటే శ్వర్లు ఈ ప్రదర్శనను ప్రారంభించి ప్రసంగిం చారు. చిత్రకారులను ప్రోత్సహించాల్సిన అవ సరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సుందర య్య విజ్ఞానకేంద్రం మేనేజర్ రమణ వివరిం చారు.

### భారతీయ కళలను, సనాతన సంప్రదాయాలను కాపాడుకోవాలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** భారతీయ కళలను, సనాతన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మల్కాజిగిరి కోర్టు పూర్వ జడ్జ్ బూర్గుల మధుసూదన్ అన్నారు. శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో 'కృష్ణాష్టమి సందర్భంగా సంగీత, నృత్యోత్సవం' నృత్యప్రదర్శనలు జరిగాయి. ప్రత్యేక అతిథులుగా జస్టిస్ బూర్గుల మధుసూదన్, ప్రఖ్యాత కూచిపూడి నాట్యగురువు, యక్షగాన కంఠీరవ అవార్డుగ్రహీత డాక్టర్ పసుమర్తి పసుమర్తి శేషుబాబు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యగురువులు ఉమాదేవి, మాధవి అంగార, సంగీత గురువు వైవిఎస్.పార్థసారథి బృందం నిర్వహించిన నృత్య కళాకారులను, సంగీత కార్యక్రమం అందరిని అలరించాయి.

## రాజస్థాన్ దళిత విద్యార్థి హత్య అమానుషం
### బాధిక కుటుంబానికి కోటి ఆర్థిసాయం అందించాలి
### సామాజిక ఉద్యమనేత జెబి రాజు డిమాండ్



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జెబిరాజు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాజస్థాన్‌లో అభంశుభం తెలియని అమాయక దళిత విద్యార్థి నీళ్లు తాగితన ఘటనలో విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడి చేతిలో దారుణహత్య ఘటన అమానుషం అని సామాజిక ఉద్యమనేత జెబిరాజు అన్నారు. ఈఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాజస్థాన్‌లో జరిగిన దళిత విద్యార్థి ఇంద్రా కుమార్ మేగ్వాల్ దారుణ హత్యను ఖండిస్తూ ఆగస్టు 23న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయడానికి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెబిరాజు మాట్లాడుతూ దేశం మొత్తం సిగ్గుతో తలదించుకునేలా రాజస్థాన్‌లో దళిత విద్యార్థి హత్య దేశానికి సిగ్గుచేటు అన్నారు. ప్రపంచం ఓవైపు ఎంతో ఆధునిక రంగులుపులుముకుని ముందుకు పోతుంటే,కులం పేరుతో ఇంతటి ఘటన చాలా దారుణమన్నారు. దీనిపై దళిత సంఘాలు మొత్తం ఒక్కతాటిపైకి వచ్చి పోరాటం చేయాలన్నారు. దేశ ప్రధాన స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆజాదికా అమృత మహోత్సవ్ నిర్వహిస్తున్నారని అమృతం ఒక్కశాతం ప్రజలు తీసుకుంటే మిగతా తొంభైతొమ్మిది శాతం ప్రజలకు విషం వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తయినా దళితులకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. ఇంద్రకుమార్ కుటుంబానికి కోటిరూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ సమన్వయకర్త తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు నరసింహ, కండే రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల జీవితాల ఆధారంగా రచనలు చేసిన గొప్ప సాహితీమూర్తి రావిశాస్త్రి

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** సామాన్య ప్రజల జీవితాలను అద్దం పట్టే విధంగా రచనలు చేసిన గొప్ప సాహితీమూర్తి రావిశాస్త్రి అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. శతవసంతాల రావిశాస్త్రి సాహిత్యంలో రాజ్యం, రాజ్యాంగం, న్యాయవ్యవస్థ అంశంపై భారత ప్రజాన్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శి డి.సురేశ్ అధ్యక్షతన ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ రాదారాణి హాజరై ప్రసంగించారు. రావిశాస్త్రి జీవితమంతా సాహిత్యాన్ని సృజించి, లోకంలో అన్యాయాన్ని, అసమానతలను వ్యతిరేకించి సమసమాజాన్ని, నవసమాజాన్ని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కేవలం రచనలలో రాయటమేకాకుండా నిజజీవితంతో అలాంటి విలువలు పాటించి అవి నిలిచేందుకు ఆ ప్రయత్నంలోనే వారికి అండగా న్యాయస్థానాల్లోనూ కోర్టు బయట కూడా అటువంటి రాతలో, మాటలో చేతల ఆచరణలో కూడా కృషి చేశారని అన్నారు. న్యాయవాదులు కూడా పేదలకు న్యాయం అందించేందుకు కఠినంగా ఉండకుండా వారికి అండగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, వీక్షణం ఎడిటర్ ఎస్.వేణుగోపాల్, హైకోర్టు న్యాయవాది ఎ.రఘుకుమార్, ఉత్తరాంధ్ర కథారచయిత కూర్మనాథ్, ఏపిఎల్ ఉపాధ్యక్షుడు ఎం.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** విద్యుత్ లైన్ల మధ్య మరమ్మత్తుల కారణంగా నేడు గంధంగూడ 33/11 కేవీ సబ్‌స్టేషన్ హైదర్షాకోట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం 2.గంటల వరకు, ఇబ్రహీంపట్నం సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నామని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వెంకటేశ్వరకాలనీ, బృందావన్‌కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీహిల్స్, పావని హార్మోని విల్లాస్, తిరుమలగార్డెన్స్, బండ్లగూడ గ్రామం, సన్సిటీ, పిఅండ్‌టీ కాలనీ, ఏబీసీడి బ్లాక్‌లు, స్పెషల్ బ్లాక్ మ్యాపులు, టౌన్ విశ్వాస్ టౌన్, హైదర్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

## గుజరాత్ సర్కార్ తీరుపట్ల నిరసన

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పౌరహక్కుల సంఘం హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద 'నేరస్తులకు క్షమాభిక్ష-ఉద్యమకారులకు జైలు శిక్షా', బిల్కిస్ బానో కేసులో గుజరాత్ సర్కార్ తీరుపట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుఉ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ మాట్లాడుతూ బిల్కిస్ బానో కేసులో నేరస్తులకు శిక్ష పడితే ఆ పదకొండు మందిని ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం మధ్యంతరంగా రెమిషన్‌ను గ్రాంట్ చేసి వారందరికి క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం అత్యంత విషాధకరమైన ఘటన అని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించిన ఆ నేరస్తులకు ఇచ్చిన క్షమాభిక్షను రద్దుచేసి వెంటనే వారందరిని జైలుకు పంపాలని డిమాండ్‌చేశారు. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న మేధావులను, వరవరరావులాంటి వారిని జైలుకు పంపారని, కాని గర్భవతిపై అత్యాచారం చేశారని ఒక పక్క సీబీఐ, మెజిస్ట్రీరియల్ కోర్టు, హైకోర్టులు తీర్పునిస్తే ఆ తీర్పును గౌరవించకుండా శిక్షాకాలం పూర్తికాకముందే రెమిషన్ పేరుతో క్షమాభిక్ష ద్వారా విడుదల చేయడం ద్వారా హేమయమైన చర్యగా అభివర్ణించారు. ఏ తప్పుచేయలేని చాలా మంది రాజకీయ ఖైదీలు జైళ్ళలో ఉన్నారని, వారందరిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు మహిళలపై అత్యాచారం చేసిన వారిని, చిన్నపిల్లలపై అత్యాచారం చేసిన వారికి క్షమాభిక్ష పెట్టకూడదని చట్టాల్లో, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టంగా ఉన్నా చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆ 11 మందిని రెమిషన్ పేరుతో క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఈ ఆందోళనలో పౌరహక్కుల సంఘం నగర అధ్యక్షుడు పిఎం.రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుమలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర, ప్రజాన్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకుడు. డి.సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మునుగోడులో నిర్వహించిన భారీ బహిరంగ సభకు గాంధీనగర్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ నేతృత్వంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. భానీ జనసమీకరణలో భాగంగా డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యునిటీ హాల్ నుంచి పెద్దసంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, నేతలు ఉమేశ్, శ్రీకాంత్, ఆనంద్, రెహ్మత్ ఆలీ, చంటితో పాటు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మునుగోడు ఆత్మగౌరవ సభకు తరలిన బిజెపి శ్రేణులు



బహిరంగ సభకు వెళుతున్న లచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



ఆత్మగౌరవ సభకు తరలివెళ్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి తదితరులు



మునుగోడు సభకు తరలి వెళ్తున్న పవన్‌కుమార్, బిజెపి నాయకులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న జక్కిడి జంగారెడ్డి

**సరూర్‌నగర్, ఎల్.బి.నగర్, వనస్థలిపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నిరంకుశపాలనను నిరసిస్తూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం మునుగోడు నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆత్మగౌరవ సభకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరవుతున్న ఈ సభకు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. అదే విధంగా 26వ వార్డు అల్మాస్‌గూడ, గుర్రంగూడ నుండి మాజీ పర్సన్ ఇంఛార్జి జక్కిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మునుగోడుకు తరలివెళ్ళారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ నుండి సీనియర్ నాయకుడు సిద్దిపేట ప్రభాకర్‌రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు రాజగోపాల్‌రెడ్డి ఆత్మగౌరవ సభకు తరలివెళ్ళారు.

**కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో...** మునుగోడులో ఆదివారం జరిగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగ సభకు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. బస్సులు, కార్లలో భారీ ఎత్తున సభకు తరలివెళ్లామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందర్‌నారాయణ, ఠాగూర్ అశ్విన్‌సింగ్, రమేష్‌చారి, సైదులు, కిరణ్, సాయినాథ్‌గౌడ్, మోతీలాల్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, కొత్త తిరుమల్, ప్రవీణ్‌తాతా, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో...** మునుగోడు నియోజకవర్గంలో కేంద్ర హోం శాఖామంత్రివర్యులు అమిత్‌షా సమక్షంలో మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గ ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభకు బియన్ రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడులో జరిగే భారీ బహిరంగ సభకు బీజేపీశ్రేణులతో కలిసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాకారం నర్సింహారెడ్డి. బొమ్మ రఘురాంనేత, రవిశంకర్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

**సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాలు గుర్తుంచుకునే విధంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ సంద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన 75 ఫీట్ల జాతీయ జెండాను ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 15 రోజుల పాటు స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు కెసిఆర్ ఆదేశాల జరుగుతున్నాయని వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన గాంధీ మహాత్ముని మరువొద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్రంలోని థియేటర్లలో ఉచితంగా సినిమాను ప్రదర్శిస్తున్నదని వివరించారు. ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో తాము లేకున్నా నేడు వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని సబితారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వజ్రోత్సవ వేడుకలు విజయవంతం అవుతున్నాయనీ అందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. జెండావిష్కరణ కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీమేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ పోరెడ్డి పద్మాభాస్కర్ రెడ్డి, వివిధ వార్డుల కార్పొరేటర్లు అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, బైగళ్ళ బాలమణి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, మాదరి సురేఖరమేష్, అక్కి మాధవిఈశ్వర్‌గౌడ్, ఎనుగుల అనిల్‌యాదవ్, కీసర గోవర్ధన్‌రెడ్డి, పస్నూరి బిక్షపతిచారి, ఎం.భీమ్‌రాజ్, కీసర హరినాథ్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ సిద్దాల బాలప్ప, మాజీ ఎంపిటిసిలు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు గడ్డమీది లక్ష్మణ్ ముదిరాజ్, ధరంకార్ కిశోర్, రాజ్‌కుమార్, సుర్వి లత శేఖర్‌గౌడ్, పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, చింతపట్ల జ్ఞానేశ్వర్, వంటేరు నర్సింహారెడ్డి, లంకాల రమేష్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



జిల్లెలగూడ చెరువు కట్టపై 75 ఫీట్ల జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి: చిత్రంలో మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రంరెడ్డి

## హబ్సిగూడ పార్కులో వజ్రోత్సవాల సందర్భంగా సంగీత ప్రదర్శనలు



సంగీత ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, డిసి అరుణకుమారి

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు పార్కులలో సంగీత వాయిద్యాల ప్రదర్శన నిర్వహించారు. హబ్సిగూడపార్కులో డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్‌ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,మున్సిపల్ డిఇ నాగమణి, ఎఇ వసంత, కీర్తిశ్రీ, శానిటేషన్ డిఇ చందన, సూపర్‌వైజర్ కె.సుదర్శన్, టిఆర్‌ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, గాయం శ్రీధర్‌రెడ్డి, పలువురు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గత పదిరోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలు మరోసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి ఆలయంలో కృష్ణాష్టమి సంబరాలు



అష్టలక్ష్మి దేవాలయంలో ఉట్లు కొడుతున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఆర్‌కెపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో శనివారం రాత్రి కృష్ణాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వుట్లకు సంబంధించిన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు చిన్నారులు కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కోలాటం ఆడి సంబురాలు జరుపుకున్నారు.

## పేద మహిళలకు అండగా షాది ముబారక్



షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పేదముస్లీం మహిళలకు షాది ముబారక్ పథకం అండగా ఉంటుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చంచల్‌గూడ, అజంపుర, చావుని, బాగ్ ఎ జహర తదితర ప్రాంతాలకు చెందిన 10 మంది మహిళలకు షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాది ముబారక్ పథకం పేదింటి ముస్లీం ఆడబిడ్డలకు వరమని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మహ్మద్ యూనుస్, మహ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి : ఉప్పల



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రజకులు తమ ఐక్యత తోనే హక్కులు సాధించుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. కొత్తపేటలోని బీజేఆర్ భవన్‌లో ఆదివారం మన రజక సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పెదవురా బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రజకుల హక్కులు, ఎస్సి హోదా సాధనకై రజక ఆత్మ గౌరవ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని కులమతాలకు సమన్యాయం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రజక కులస్తుల కోసం దొబిగాట్ల తోపాటు ఉచిత కరెంటు అందజేస్తున్నారని తెలిపారు. బీసీ లోని అన్ని కులాల సంక్షేమంకోసం అనేక ప్రజాపథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి రజకుల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రజకులు ఐక్యంగా తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. ఉప్పల ఫౌండేషన్‌ఆధ్వర్యంలో నిరుపేదలకు తాము సహకారం అందిస్తున్నామన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయమై కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్రఅధ్యక్షుడు మాచర్ల ఉప్పలయ్య, జాతీయ రజక సంఘం కో ఆర్డినేటర్ మల్లేష్‌కుమార్, యూత్‌అధ్యక్షుడు నల్లతీగల రాజు, ప్రధాన కార్యదర్శి కొల్లంపల్లి వెంకట్‌రాములు, లావణ్య, శిరీష, మంజుల, అనురాధ, సాయి, కనకయ్య, చంద్రశేఖర్, జీవన్‌చౌదరి, గోవిందు, మల్లేష్ పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో నాట్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్స్ ఎక్స్పో ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వాణి రమణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మూషిక వాహన, పలుకే బంగారమయేనా, నారాయణతేయ్, అద్‌నిరుపుమా, సునర్దరాకారుడు, జయము, కృష్ణశబ్దం, తిల్లాన, దశావతారాలు, బోశంభో, స్వాగతం కృష్ణ, సరస్వతి కీర్తన, నాధ తనుమనిషం, రామాయణశబ్దం, కామాక్షిస్తుతి తదితర అంశాలను అక్షర, గుహ్య, హరిణి, విద్య, ఐశ్వర్య, ఆద్య, అక్షయ, ప్రజ్ఞ, రిషిక, హాసిని తదితరులు తమ ప్రదర్శనలతో మెప్పించారు. మినీ శిల్పారామంలో జరుగుతున్న హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌లో వివిధ రాష్ట్రాల నుంచి చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు సందర్శకులు తరలివచ్చినట్లు తెలిపారు. సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.

## అనురాగ్‌నగర్ కాలనీ అధ్యక్షునిగా శ్రీనివాస్



కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గంలో కార్పొరేటర్ మల్లేష్ ముదిరాజ్

**సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అనురాగ్‌నగర్ కాలనీసంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా మాదరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ సమక్షంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా శివశంకర్, కోశాధికారిగా గోపాల్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధిలో కాలనీ సంఘాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్‌గా కాలనీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని స్పష్టం చేశారు.

## బిజెపిని అధికారంలోకి తీసుకు రావడానికి సైనికుల్లా పని చేయాలి

**సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. బిజెపి ఎన్నికల కమిటీ సభ్యుడు, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమితులైన సందర్భంగా లక్ష్మణ్‌ను మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎక్కువ స్థానాల్లో గెలుపొందడానికి పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చిడ్ కాలనీలో మొక్కలు నాటిన మేయర్



మొక్కలు నాటుతున్న మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ శేఖర్

**సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్ బాలాపూర్ ఆర్చిడ్ కాలనీలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎఇ రాంప్రసాద్‌రెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ రాజగోపుర కలశ స్థాపన



ఊర పోచమ్మ ఆలయంలో రాజగోపుర కలశ స్థాపన పాల్గొన్న హరీష్ తదితరులు

**రామంతాపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ గోఖలేనగర్‌లోని ఊరపోచమ్మ ఆలయంలో నవగ్రహ, గణపతి విగ్రహ ప్రతిష్టాపన, రాజగోపుర కలశ స్థాపన పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ చైర్మన్ కక్కిరేణి హరీష్, కోశాధికారి ఎం.వి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంత శ్రీనివాసాచార్యులు, వేదాంత సాయికిరణాచార్యులు, వేల్పూరి జయవర్ధనాచార్యులు పర్యవేక్షణలో వివిధ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గోపూజ సంకల్పం, గణపతిపూజ, పుణ్యాహవాచన, దీక్షాధారణ, ఋత్విగ్వరణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధన, యాగశాల ప్రవేశ భూతోచ్చాటన, అఖండ దీపారాధన, వాస్తు రక్షఘ్న హోమాలు, కర్తరీ కలశ స్థాపన తదితర పూజలు నిర్వహించారు. ఆదివారం వివిధ కార్యక్రమాలతోపాటు మహాన్నపనం, దాయధివాసం, వస్త్రాదివాసం, శయ్యాదివాసం, పుష్పాధివాసం, అధివాసాంగ హోమాలు, మూలమంత్ర హోమాలు, అనుష్ఠిత మూల మంత్ర హోమాలు, చండీహోమం ఉంటాయని తెలిపారు. ఈనెల ఆదివారం ఉదయం నేత్రబంధం, విగ్రహాలకు, కలశాలకు ఒడికట్టు బియ్యం, ఊరేగింపు, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ట, రత్నధాతు, నిక్షేపణ, విగ్రహ ప్రతిష్ట, 96 కలశ హోమాలు, కళాన్యాసాలు, అధివాసాంగ వ్రత హోమాలు, ప్రాణ ప్రతిష్ట, కలశాధ్యాసనం, సర్వకలశాభిషేకాలు, తిలకధారన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కృష్ణాష్టమి వేడుకలు



రామంతాపూర్‌లో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి, కక్కిరేణి చేతన, గంధం జ్యోష్ణ తదితరులు

**రామంతాపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు బాలయ్య, ఆనంద్‌యాదవ్, రాజు యాదవ్, సర్వ రవి యాదవ్, గణి యాదవ్, నర్సింగ్‌యాదవ్, ఆవులగడ్డ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, పలువురు పార్టీల నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణుడి విగ్రహాన్ని అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. యాదవ కులస్థులు వివిధ వేషదారణలతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పుర వీధులతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బిసి సొసైటీకి స్థలం ఇవ్వాలని మంత్రికి వినతి

**సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో బిసి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీకి స్వంత భవనం కోసం స్థలాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని సొసైటీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మంత్రికి ఒక వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా గుర్రంగూడలో మెట్రోవాటర్ సరఫరాను మెరుగుపరిచి రోడ్ల నిర్మాణం చేయాలనీ స్మశాన వాటిక సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దడిగ రమేష్, కార్యదర్శి అప్పారావుగౌడ్, కోశాధికారి మహేష్‌లతో పాటు మధుబాబు, రవిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలందించాలి : శ్రీలత శోభన్‌రెడ్డి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ ఆసుపత్రి వారు వైద్య సేవలందించాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని ఎంజి హాస్పిటల్ అండ్ డయాలసిస్ సెంటర్ అహమ్మద్ హెల్త్ కేర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఆధునాతనమైన డా.హమేద్ అలి ఖాన్ డయాలసిస్ సెంటర్‌ను డిప్యూటీ మేయర్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తార్నాక ప్రజలకు ఇలాంటి ఆధునాతనమైన డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పేద వర్గానికి తక్కువ ఖర్చుతో డయాలసిస్ చేయాలని ఆమె సెంటర్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, గాంధీ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్. డా. షబానా నజీన్, హమీద్ మహ్మద్ ఖాన్ సాహెబ్, సెక్రటరీ మహ్మద్ రషాదుద్దీన్,ఇంచార్జి ఎండి. ఖలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న

**మలక్‌పేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న పేర్కొన్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆమె సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భవిష్యత్తు తరాలకు చక్కటి పర్యావరణాన్ని అందించడానికి కషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన

**ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్ శ్రీ షిరిడిసాయి సంస్థాన్ ట్రస్ట్‌ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని సంస్థాన్ చైర్మన్ గుండా మల్లయ్యగుప్తా తెలిపారు. ఆపదలో ఉన్న చిన్నారులు, నిరుపేదలకు అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో భాగంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున యువకులు రక్తదానం చేశారని తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లను అందజేశామని తెలిపారు.

## దళితబంధుతో పేదల జీవితాల్లో వెలుగులు



చిలుకానగర్‌లో దళితబంధు పథకం కింద ఏర్పాటు చేసిన దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** దళితబంధు పథకం నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం చిలుకానగర్ డివిజన్‌లో మొగిలిపాక రాంచందర్, సందేపల్లి శ్రీనివాస్‌లు దళితబంధు పథకంతో ఏర్పాటు చేసుకున్న టెంట్ హౌజ్, బియ్యం దుకాణాలను ఆదివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, మాస శేఖర్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మధురంజన్ తెలిపారు. సత్యనగర్ పీడర్ పరిధిలోని సత్యనగర్, శాంతినగర్, ఉప్పల్ భగాయత్, కట్ట మైసమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదే విధంగా బోడుప్పల్ పీడర్ పరిధిలోని ఉప్పల్ ప్రధాన రహదారి, భరత్‌నగర్, సాయిరాంకాలనీ, మహంకాళిబస్తీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ మధురంజన్ తెలిపారు.

**రామంతాపూర్‌లో...** రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని విశాల్ పీడర్ పరిధిలోని విశాల్, గంగ, యమునా బ్లాక్, గణేష్‌నగర్, మధురానగర్, పిఎస్‌కాలనీ, శ్రీనివాసపురం, బ్రహ్మంగారి దేవాలయం, దూరదర్శన్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.